ఈ విషయం తను అనుభవపూర్వకంగా తెలుసుకున్నదే. అయితే తను తన విద్యార్థులను భయపెట్టడం తప్పే. ఇకనుండి విద్యార్థులకు తనంటే భయం లేకుండా చూచుకోవాలి. విద్యార్థుల ఎడ చనువుతో ప్రవర్తిస్తూ వారికి చదువుపై ఆసక్తి కలిగింపజేయడం ఉపాధ్యాయునిగా తన ధర్మం, ఆలోచనల్లోనుండి తేరుకున్నాడు మాస్టరుగారు.

"నిజమేనమ్మా రేపటినుండి మిమ్మల్ని ప్రేమతో చూచుకుంటాను. నాముందు నిర్భయంగా చదివేలా చేసుకుంటాను" అంటూ ప్రేమతో హేమ తల నిమిరారు మాస్టరుగారు.

పిల్లలంతా ఆనందంగా మాస్టరు వైపు చూశారు.

★

# కొన్ని నిజాలు

క్రమశిక్షణ మనిషికెంతో లాభం.

ప్రజాస్వామ్యమే దేశాన్ని నిలబెడుతుంది, మరియు పడగొడుతుంది.

శృతి తప్పిన రాగానికే ఆతురత ఎక్కువ.

చీకట్లోని నీ నిశ్చలమయిన గొప్ప సుశ్శీలమే; నీకు బలము, తేజస్సును కలిగిస్తుంది.

ఒక వ్యక్తిపై మమకారమనేది, ఆవ్యక్తి దూరమయితే గాని అవగాహన కాదు.

మంచి పనివలన పది మంది హృదయాలు ఆనందంతో నిండిపోతాయి కాని, చెడ్డ పని వలన కొందరి హృదయాలే తృప్తిపడతాయి.

ఏ వ్యక్తిగాని వ్యక్తిత్వానికే లొంగుతాడు కాని, మరి దేనికీ లొంగడు.

—విజయభాస్కర్.

# గుణపు కళ్లెం!

రచన: శ్రీ రాజాగణేష్.

"శ్యాం! ఏది నీ హోం వర్కు చూపించు"

"లేదండీ! హోం వర్కు చెయ్యలేదు." ఇదీ శ్యాం సమాధానం.

"ఎందుకు చెయ్యలేదు? ఎందుకు? రోజూ ఇంతేనా? స్టాండ్ అప్" అరిచాను.

"మా డాడీ సినిమాకి రమ్మన్నారు. మమ్మీ రేపు చదువుకోవచ్చులే...పడుకోమంది."

"ఊహూ! పచ్చి అబద్ధాలు ... నీ అబద్ధాలెవరికి తెలీవు... చెయ్యిపట్టు."

శ్యాం చెయ్యిపట్టలేదు. నోరు కదపనూలేదు. పైగా తినేసేలా కోపంగా చూస్తున్నాడు.

"ఏం? చెయ్యిచాపవేం! చాపు చెయ్యి" గద్దించాను.

"కావలిస్తే ఫోన్ చేసి కనుక్కోండి ...... నేనేం తప్పు చెయ్యందే దెబ్బెందుకు తినాలి? చెయ్యిచాచను."

ఇదీ వాడి సంజాయిషీ.

"ఊహూ! అయితే క్లాసు విడిచిపెట్టేవరకూ అలాగే నిలుచో"

క్లాసు విడిచిపెట్టేవరకూ వాడలాగే నిలుచున్నాడు.

శ్యాం చాలా చక్కని వాడు. వాణ్ణొక్కసారి చూస్తే చాలు...ఏదీ ఆత్మీయత, ఆదరణా, ప్రేమా పుట్టుకొస్తాయి. కానీ వాడి పెంకితనం చూస్తే మాత్రం కోపం తారాస్థాయి చేరుకుంటుంది. నిజం చెప్పాలంటే ఈ క్లాసులో అందరికన్నా శ్యాం అంటే నాకొక ప్రత్యేకమైన అభిమానం. అయినా వాడి పెంకితనం చూసి శిక్షించ కూడదనుకుంటూనే శిక్షిస్తాను. తర్వాత బాధపడ్తాను. నాకిది బాగా అలవాటయి పోయింది. క్లాస్ రూం విడిచిపెడ్తూ-"శ్యాం! రేపట్నించి హోం వర్క్ చెయ్యకండా క్లాసుకి వచ్చావో టీ. సీ ఇప్పించేస్తాను జాగ్రత్త!" అని బెదిరించి కదిలాను.

"గాడిది గుడ్డు ... నీముఖం ... నువ్వేం చేస్తావ్? బోడి!" ఏవేవో గొణిగాడు, నా పాము చెవులకు వాడి మాటలు వినిపించకపోలేదు. అయినా నాదారిన్నేనన్నడిచాను. లోలోనే నవ్వుకున్నాను. శ్యాం కళ్ళల్లో తళుకులూ, ఓరఓర చూపులూ, రాజేంద్రని పోలి ఉంటాయి. వాడి నిర్మలమైన నవ్వు ముఖం జన్మజన్మల నుండీ అందుబాటులో ఉంటున్నట్టనిపిస్తుంటుంది. అన్నింటా వాడు రాజేంద్రని పోలి ఉండడం వల్ల వాడంటే నాకు అవ్యాజమైన అనురాగం. రాజేంద్ర! రాజేంద్ర! ఎక్కడున్నాడో? ఎలా ఉన్నాడో? ఈ పిచ్చిదాన్ని మర్చిపోయాడేమో? ఏమో?

నిన్ను నమ్మి మోసపోయినా నీ నీడలోనే నిలుచున్నాను రాజేంద్రా! నీ స్థానంలో మరొకర్ని నిలబెట్టుకోలేక, నీ మధురస్మృతుల్ని పట్టుకు వ్రేలాడుతున్నాను. రాజేంద్రా! నీ ప్రియురాలిగా, నీ భార్యగా, నీదానిగా ఇంకా నేను బ్రతికే ఉన్నాను రాజేంద్రా!" ఏవిటేవిటో ఆలోచిస్తూ నడుస్తున్నాను.

"ప్రిన్సిపాలమ్మగోరు పిలుత్తుండారండీ!" అన్న మల్లయ్యమాట విని ఉలిక్కిపడ్డాను. ఇహలోకంలోకొచ్చి "వస్తున్నానని చెప్పు" అన్నాను.

మేడమ్ గదిలో ప్రవేశించాను.

ఆమె నవ్వుతూనే— "నీ మీదకొక కేసొచ్చింది" అన్నారు.

"ఏవిటి?" నవ్వుతూనే ముక్తసరిగా అడిగాను.

"మామూలే! మనకిది కొత్తేమీకాదు. సెకండ్ ఫారం చదువుతున్న శ్యాం లేడూ? వాణ్ణి నువ్వు మరీ కఠినంగా శిక్షిస్తున్నావట కదూ? వాళ్ళ నాన్నగారు ఫోన్ చేసి చెప్పారు. తనిప్పుడొస్తానన్నారు. ఆయనొచ్చేవరకూ ఉంటావా? నన్నే ఏదేనా సర్ది చెప్పి పంపించెయ్యమంటావా? అనడిగారు మేడమ్.

"దానేముంది మేడేమ్. ఆయనొచ్చేవరకూ ఉంటాను. పిల్లలకు శిక్షణ, క్రమశిక్షణా అలవర్చడంతో పాటుగా, అవసరమైతే శిక్షించడం కూడా న్యాయమేనని నేనే చెప్తాను. ఏదయినా వాళ్ళ శ్రేయస్సుకోసం, వాళ్ళను తీర్చిదిద్దడం కోసమే కదండీ?"

"నాకు తెలియంది కాదు సునీతా! అదంతా తల్లిదండ్రుల వెర్రిప్రేమ అంతే!"

"మే ఐ కమిన్ మేడమ్!" అనే గంభీరమైన పదజాలం వెలుపల్నించి దూసుకుని మరీ వచ్చింది. ఆస్వరం ఎక్కడో విన్నదే! బాగా పరిచయమున్నదే!

అతను లోపలికి వచ్చారు. సీట్లో కూర్చుంటూనే—

"మేడమ్! ఆ సునీతా మేడమ్‌ని పిలిపించండి... చూడండి మేడమ్! శ్యాం మా కొక్కగాని ఒక్క కొడుకు. మా అందరిప్రాణాలూ వాడొక్కడి మీదనే. వాణ్ణి మీరు కొట్టకుండా క్రమశిక్షణలో పెట్టలేరా?" అని నావైపు తల తిప్పారు. అంతే! మరో మాటయినా అతని నోటమ్మట ఊడి పడ్లేదు.

తల పగిలిపోతున్నట్టనిపించింది నాకు. విచిత్రంగా ప్రిన్సిపాల్ రూంలో వస్తువులన్నీ గిర్రుగిర్రున తిరుగుతున్నట్టనిపించింది. తలవాల్చేసుకున్నాను. చాలాసేపటి మౌనం తర్వాత ఏదో సంజాయిషీగా చెప్పబోయాను. అంతలో అతనే—





ఎల్లప్పుడూ...

ఒలింపిక్

బ్లూ బర్డ్ బనియన్లనే

ఉపయోగించండి.

: తయారించువారు :

ఒలింపిక్ నిట్టింగ్ కంపెని, తిరుపూరు - 638 604

"నేనింతగా అడగడానికో కారణముంది...శ్యాం దెబ్బకు సహించలేదు. కానీ మహా అల్లరి. ఒకసారి నేను కోపం పట్టలేక వాణ్ణి కొట్టాను. అప్పుడే మన్నాడో తెల్సా?...నాన్నగారూ మీరీసారి కొట్టారో...మీరు డ్రైవ్ చేస్తున్నప్పుడు మీకారు క్రింద పడి చస్తాను అన్నాడు. వాడు మహా మొండిదేరిపోయాడు, అలా చేసినా చేస్తాడు."

"విన్నావుగా సునీతా!" అన్నారు ప్రిన్సిపాల్.

"అలాగే మేడమ్! శ్యాంని కొట్టకుండా క్రమశిక్షణ పెడ్తాను" అన్నాను, ముక్తసరిగా ఆయన నాకూ, మేడమ్‌కీ వెళ్లొస్తానన్చెప్పి వెళ్ళిపోయారు. మేడిమ్‌కీ చెప్పి నేను కూడా ఇంటి ముఖం పట్టాను.

♦ ♦ ♦

"నీతా! నిన్నే!" మధురమైన అతనిపిలుపు వెంటాడుతూ, నా వెనగ్గా నా రాజేంద్ర పిలుపు. చిరకాలంగా అలమటిస్తున్న పిలుపు గుండెల్ని మృధువుగా తడుముతున్న ఆ పిలుపు నన్ను నేను అదుపులో ఉంచుకోలేని బలహీనత సృజించే నా రాజేంద్ర పిలుపు సందేహం లేదు అతనిదే ఆపిలుపు.

కారు నాకాళ్ళముందాగింది నేను కూడా ఆగిపోయాను.

మళ్ళీ అదే పిలుపు నీతా! నీతా! నిన్నే! నిన్నే!

"రా! ఇలారా!" కారు డోర్ తెరిచి కళ్ళతోనూ, నోటితోనూ పిల్చారతను.

"దయచేసి అలాపిలవకండి" గొంతుచించుకు అరిచాన్నేను.

ఆయన ఆశ్చర్యంగా చూస్తూ ఉండిపోయారు.

నేను చటుక్కున కదిలి ముందుముందుకి జోరుజోరుగా కదిలాను.

మళ్ళీ కారు సడన్ బ్రేక్‌తో నాకాళ్ళముందాగింది. నేను కూడా ఆగిపోయాను.

నీతా! నేన్చెప్పేది విను ప్లీజ్! ఒక్కనిముషం!

"వినను! వినాల్సిన అవసరం లేదు! నన్నే లారీ కిందయినా పడమంటారా? నాదారి కడ్డురాకుండా వెళ్ళిపోతారా? చెప్పండి." జీరవోయింది నాగొంతు.

ఎందుకో ఎన్నడూ లేంది నాకళ్ళల్లో కన్నీళ్ళు!

అతని కారు వేవేగంగా కదిలి నాకళ్ళకు కనిపించనంత దూరంగా పోయింది.

అతనెవరు? అతనే...అతనే నా రాజేంద్ర! ఒకప్పుడు ప్రేమించి పెళ్ళి చేసుకున్నాం మేం ఇద్దరం. ఆరేళ్ళపాటు రోజులు హాయిగా, తీయగా గడిచి పోయాయి... "కోర్టులో విడాకులివ్వక తప్పదు, లేదా నువ్వు మర్యాదగా తప్పుకోనైనా తప్పదు. ఏదెలా ఉన్నా రాజేంద్ర బాబుకి మేం మరో పెళ్ళి చేసెయ్య దల్చుకొన్నాం. నీలాంటి గొడ్రాలితో ఈవంశం అంతరించి పోవడానికి వీల్లెదు రాజేంద్ర మొదటిభార్యగా ఈ ఇంట్లో ఉంటావా? ఈ ఆస్థిపాస్థుల్లో వాటా తీసుకునితావా? ఏదెలాజరిగినా నువ్వే నా వంశం నిలపాలి? ఆలోచించుకో!" ఇది ఆనాటి అత్తయ్యగారి మాటలు ఇకనా ఆలోచన్లు.

నిజమే! డాక్టరమ్మనాకు పిల్లలు కలగరని చెప్పనే చెప్పారు. నావల్ల నా రాజేంద్ర వంశం అంతరించి పోవడమా? వీల్లెదు! నేనేం చెయ్యాలి? నేనేం చేయను? నాదారి నేను చూసుకోవడమే ఉత్తమం అదేసరైన మార్గం...అంతే! ఆరోజే నేను కావాలనే అతనికి దూరమయ్యాను మళ్ళీ...ఇన్నాళ్ళకు...ఇన్నేళ్ళకు...

"అబ్బా!" అరిచాను ఎవరో విసిరిన రాయి నానుదుట బలమైన గాయం చేసింది.

చుట్టూ చూశాను పరుగు తీస్తున్న శ్యాం 'శ్యాం! శ్యాం!' అస్పష్టంగా నా పెదిములు కదిలాయి గాయం చిమ్మిన రక్తం ధారకట్టింది ఈ బుర్రెప్పుడో బొప్పి కట్టింది విధిచేసిన గాయాల్తో, నేను తీసుకున్న నిర్ణయాల్తో, ఈ జీవితమనే గుర్రపుబగ్గీ ఎక్కడెక్కడో కళ్ళాన్ని బిగించి ఆపుతూ మళ్ళీమళ్ళీ ముందుముందు కురుకుతోంది జీవితమంటే ఏదో తెలిసీ ఉక్కిరి బిక్కిరి సంఘటన లేనేమో?! రిక్షాలో కూలబడి, ఆస్పత్రికెళ్ళి కట్టు కట్టించుకున్నాను ఇల్లు చేరుకున్నాను పిల్లలు నాచుట్టుముట్టారు ఎంత ఆందోళన చెందారని? ఎన్ని ప్రశ్నలు వేశారని? ఎంతగా ఏడ్చారని? నాపిల్లలు......నా రవీంద్ర...నా అనంత...నారోజా...నాపిల్లలు...పిల్లలేని కొరత ... నాకిప్పుడులేదు ... నాకోసం ఆరాటం చెందే నాకంటి పాపలు నా పెంపుడు పిల్లలు.

రోజూలాగే మామ్మూలుగా స్కూల్‌కి వెళ్ళాను.

స్కూలంతా గందరగోళంగా ఉంది పిల్లలు తమతమ సెలవుల్లోలేరు.

"శ్యాం నిన్నరాత్రి వాళ్ళనాన్నగారి కారుకిందేపడి చచ్చిపోయాడట మేడమ్! అందుకని ఈరోజు సెలవిచ్చ

కాదు" అంది మాస్కుల్లోనే చదువుతున్న కమల.

"ఆఁ!" నిర్ఘాంతపోవడం తప్ప ఏం చేయాలో తోచలేదు.

రోజులు క్షణాల్లా గడిచిపోతున్నాయి కానీ అంతులేని అశాంతి మరీ మరీ వేధిస్తోంది అతన్ని చూడాలనీ, అతన్ని చేరాలనీ, అతని దగ్గర సేదతీర్చుకోవాలనీ అనిపిస్తోంది. అతన్ని కలుసుకోవడం సర్వకల్ల. ఎట్టిపరిస్థితుల్లోనూ కుదరదు. ఒకే ఒరలో రెండు కత్తులిమడవు ఇది నాదృఢమైన భావన ఈ రెంటి మధ్యా సంఘర్షణ.

ఆరోజు షాపింగు నుండి ఇంటికి వచ్చి చూస్తే - నారాజేంద్ర-నాపిల్లల్తో కలిసిపోయి ఆడుకుంటున్నారు ఎన్నోమాటలు మూటలు విప్పి అతనికి చెప్తున్నారు గుమ్మందగ్గరే నిలిచిపోయి. అలా చూస్తూ ఉండిపోయాను నాఆనందానికి అవధుల్లేదు శ్యాం చావు అనే విచారాన్నుండి ఆయనిప్పుడిప్పుడే కోలుకుంటున్నట్టనిపించింది వెళ్ళి ఓదార్చాలనిపించింది, ఎన్నెన్నో మాట్లాడాలనిపించింది ఎలామాట్లాడాలో, ఏంచెయ్యాలో తోచలేదు. గుమ్మం దగ్గరేనిల్చుండిపోయాను అతను లేచారు వెలుపలికి వచ్చారు పక్కకి తప్పుకుని చీకట్లోనే నిలిచిపోయాన్నేను. కాలచక్రం పరుగులు తీస్తూనేఉంది.

★

తల్లి :—ఎందుకు నాయనా ఏడుస్తున్నావు?

కొడుకు :—కాంగో ఎక్కడుందో మరిచిపోయానని మాస్టరు కొట్టారు.

తల్లి :—మతి భ్రష్టవెధవా! బాగా వెతుక్కో ఎక్కడ పారేశావో?

—ఎ. గోపాలరావ్, గుంటూరు.

★

"కథాంజలి"లో వెలువడే కథలన్నీ కేవలం కల్పితము. ఎవరినీ ఉద్దేశించి వ్రాసినది కాదు. రచయితల రచనలకు మేము ఏమాత్రము బాధ్యులుకాదు. —సంపాదకుడు.

# ఆశలు - ఆశయాలు

శ్రీమతి ఆర్. వసంత రామానుజం.

(గత సంచిక తరువాయి)

బుజంగరావు కుర్చీ నుండి లేచి, శేఖర్ దగ్గరకచ్చి "శేఖర్! కొద్దిరోజులుగా నాలో మానసికంగా ఎన్నో బాధలు వుంది. అందు వలన..." అని అంటూడంగా—

"సార్! మీబాధలు మన ఆఫీసులోని వారికి తెలీకపోయినా, నాకు మాత్రం తెలుసు మేము మాత్రం మీ బిడ్డలము కాదా? ఎందుకు మమ్మల్ని విడచివెళ్ళిపోతారు?" అని భుజంగరావును కౌగలించుకొని చిన్న పిల్లాడిలాగ ఏడ్చాడు శేఖర్.

భుజంగరావుకు ఏమిచెప్పాలో ఎలా ఓదార్చాలో తెలియకుండా పోయింది.

డిస్పాచ్ క్లర్కు రవి "సార్! మీవలన నేను మంచి దారిలోనికి వచ్చాను. మీ అభిమానాన్ని చూరగొని బాగుగా పనిచేస్తున్నాను. అలాగే మన ఆఫీసులో ప్రతి ఒక్కరిని తీర్చి దిద్దారు. అటువంటి మీరే మమ్మల్ని చెడుదారిలోని త్రోసి వెళ్ళతారా?...అన్నాడు.

అందరు ఏక కంఠంతో "మమ్మల్ని వదలి వెళ్ళకండి సార్" అని అంటూవుంటే భుజంగరావు ఏమి మాట్లాడలేకపోయాడు.

శేఖర్ కన్నీళ్ళు తుడిచి "అలాగే శేఖర్! మిమ్మల్ని వదలివెళ్ళను మీతోవుంటాను కాని నేను రెండు నెల సెలవు తీసుకోని వెళ్ళితర్వాత మీతో బాటు వుంటాను" అని అంటూవుంటే అందరి ముఖంలోను సంతోష రేఖలు చిగురించినవి బాస్ కూడ సంతోషంతో చప్పట్లుతో పొంగిపోయాడు.

"కాని మరొక్క విషయం డియర్ ఫ్రెండ్స్ అండ్ డైరక్టర్స్! మంచివాడు చురుకైనవాడు బుద్ధిమంతుడైన శేఖర్ మన ఆఫీసు మేనేజరుగా వుంటారు నానిర్ణయానికి